తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి



## రజక యువజన సంఘం నూతన కమిటి ఎన్నిక

**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**



పురపాలక కేంద్రంలో రజక సంఘ భవనంలో బుధవారం రజక యువజన సంఘం నూతన కమిటీని పట్టణ సహకార సంఘం అధ్యక్షులు ఇబ్రహీంపట్నం రమేష్, యువజన సంఘం గౌవర అధ్యక్షులు రాంచర్ల ప్రభాకర్, సహకార సంఘం మాజి అధ్యక్షులు చేరాల లింగయ్య ఆద్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన సంఘం అధ్యక్షులుగా నల్లగంటి ప్రకాష్, ఉపాధ్యక్షులుగా బండిరాల కుమార్, ప్రధాన కార్యదర్శిగా సైదిగాని శ్రీకాంత్, కోశాధికారిగా చేరాల ప్రేమ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా చేరాల రాజు, బీమరాజు, ఇబ్రహీంపట్నం శేఖర్, బండిరాల శేఖర్, సైదిగాని రాజు, స్వామి, పాండు, అనీల్, లింగస్వామి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు చేరాల బీంరాజు, నలగంటి మల్లేశ్, సైదిగాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తెగి పడిన విద్యుత్ వైర్ ఒకరు మృతి

### డ్రైవర్ చాకచక్యంతో బయటపడ్డ కూలీలు

**గుండాల, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**



ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తెగిపడి ఒకరి మృతిచెంది, మరో 14 మంది ప్రణాలతో బయటపడిన సంఘటన మండలంలోని సీతారాంపూరం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో పత్తిచేను వేరడానికి 15 మంది కూలీలు టాటాఏసి వాహనంలో వెళ్తుండగా ప్రమాధవశాత్తు విద్యుత్ తీగె తెగి టాటాఏసి వాహనంపై పడింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి అందులోని ఉలీలు భూమికి తగులకుండా దూకాలని సలహా ఇవ్వడంలో అందులోని 14 మంది కూలీలు దూకారు. ఇందులో ఇందిరా పద్మ(45) అనే మహిళ టాటాఏసి నుండి దిగుతున్న సందర్భంలో భూమికి కాలు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మృతుని సోదరుడు యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.యాకన్న తెలిపారు.

# గ్రూప్-I పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**భువనగిరి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

ఈ నెల 16న నిర్వహించబడే గ్రూప్–1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరిండెంట్లకు సూచించారు. బుధవారం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషనర్ సెక్రెటరీ అనితారామచంద్రన్ సర్వీస్ కమీషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరిండెంట్ల, పరీక్షల చీఫ్ సూపరిండెంట్లతో ఈ నెల 16న నిర్వహించే గ్రూప్–1 ఫ్రిలిమినరి పరీక్ష ఏర్పాట్లను జిల్లాల వారిగా సమీక్షిస్తూ పరీక్షలకు విస్తృత ఏర్పాటు చేయాలని పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, పారిశుద్యం, అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ దీపక్‌తివారి, అడీషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డితో కలిసి అధికారులతో పరీక్షా నిర్వహణ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 13 కేంద్రాల ద్వారా 3,644 మంది అభ్యర్థులు పరీక్షలు రాయడం జరుగుతున్నట్లు దీనికోసం 4 లైజెన్ ఆఫీసర్స్, 13 అసిస్టెంట్ లైజెన్ ఆఫీసర్, 4 ఫ్లయింగ్ స్కాడ్ టీంలు, 13 మంది చీఫ్ సూరిండెంట్లు, 204 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని ఉదయం 10.30 నుండి మద్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్షలకు హాజరవు అభ్యర్థులు ఒక గంట ముందుగానే హాల్‌టికెట్లతో పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని, పరీక్షా కేంద్రానికి ఉదయం 8.30 గంటల నుండి అనుమతించడం జరుగుతుందని, 10.15 తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా హాలుకు అనుమతించడం జరుగదన్నారు. పరీక్షా కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు తీసుకోవడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్ వాచ్, క్యాల్యుకులేటర్, బ్లూటూత్, గణిత పట్టికలు, వాచ్‌లు అనుమతించబడవని అభ్యర్థులు షూ ధరించి రావొద్దన్నారు. హాల్ టికెట్‌తో పాటు ఏదైన గుర్తింపు కార్డును తీసుకురావాలన్నారు. పరీక్ష నిర్వహణకు సంబందించి హెల్ప్‌లైన్ నెం.9848026032 ఏర్పాటు చేయడం జరిగిందని బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపు ఏర్పాటు, 144 సెక్షన్ అమలు, జిరాక్స్ షాపుల మూసివేయడంపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపి నారాయణరెడ్డి, జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వర్‌రావు, చీఫ్ సూపిరిండెంట్లు, ఫ్లయింగ్ స్కాట్స్, లైజెనింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ లైజనింగ్ అఫీసర్స్, విద్యా, వైద్య, ఆర్టిసి అధికారులు పాల్గొన్నారు.



## జిల్లాలో పకడ్బందీగా గ్రూప్ I పరీక్షలు నిర్వహిస్తాం

**జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్**
**సూర్యాపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షను జిల్లాలో పగడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 9181 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని వీరి కోసం 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 31చీఫ్ సూపరిండెంట్లు, 12లైసన్ ఆఫీసర్లు, 31 అసిస్టెంట్ లైజన్ ఆఫీసర్లు, అన్ని చీఫ్ సూపర్డెంట్స్ రూమ్స్ లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ వైస్ ప్రిన్సిపాల్, తహసిల్దార్, నాయబ్ తహసిల్దార్, జిల్లా అధికారులను నియమించడం జరిగిందని , అభ్యర్థులు నియమ నిబంధనలు అతిక్రమించినచో క్రిమినల్ చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ సమావేశంలో టిఎస్పిఎస్సి సెక్రటరీ అనిత రాంచంద్రన్, జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, యస్.పి. రాజేంద్ర ప్రసాద్, అదనపు కలెక్టర్ యస్. మోహన్ రావు, ఆర్.డి.ఓ రాజేంద్ర కుమార్, డి.ఈ.ఓ అశోక్, ఏ.ఓ శ్రీదేవి, పర్య వేక్షకులు చంద్రశేఖర్, చీఫ్ సూపరింటెండెంట్లు, లైసన్ ఆఫీసర్స్, అసిస్టెంట్ లైసన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పరామర్శ

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన టివి5 ఛానల్ రిపోర్టర్ ప్రజ్ఞాపురం వెంకన్న అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందగా విషయం తెకలుసుకున్న నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపుతూ వారికి 15,000 రూపాయలకు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నారకులు దుబ్బాక శ్రీధర్, పుల్లెంల ముత్తయ్య, ప్రజ్ఞాపురం శివశంకర్, మేడి శంకర్, నడింపల్లి మశేష్, తదితరులు ఉన్నారు.

## సమాచార హక్కు చట్ట ఫలాలు ప్రజలందరికీ అందాలి

**కోదాడ రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త**

సమాచార హక్కు చట్టంతోనే ప్రభుత్వ అధికారుల్లో జవాబుదారీతనం పెరిగిందని కోదాడ డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కేంద్ర ప్రభుత్వం రూపొందించి అమలులోకి వచ్చిన నేటికీ 18 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా కోదాడ నియోజకవర్గ సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి పౌరుడు ఏ శాఖలోనైనా సమాచారం తెలుసుకోవచ్చున్నారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. చట్టాన్ని అడ్డం పెట్టుకుని బెదిరింపు ధోరణులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీతో పాటు పట్టణ సిఐ, ఎస్ఐలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పగిడిపల్లి ఏసుపాదం, గంధం పాండు, కాసర్ల రాజశేఖర్, ఎస్కె అహ్మద్, పాతకోటి రామారావు, బాజీ, రషీద్, కర్ల కాంతారావు, మాతంగి శ్రీనివాస్, ఎస్కె బాలేసాహెబ్, వేనేపల్లి యాదగిరిరావు, కాంపాట రామకృష్ణ, గడ్డం ఏసు, సోమపంగు రవికుమార్, మద్దెల రవికుమార్, ఎండి హైమద్ తదితరులు పాల్గొనా న్నరు.



## భాదిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**కేతేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



మండల పరిధిలోని గుడివాడ గ్రామంలో బుధవారం నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ మాతృమూర్తి దశదినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన రోడ్డ ముత్తులు దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల ఖాళీలను భర్తీ చేయండి

**త్రిపురారం, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



మండలంలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న రేషన్‌షాపుల డీలర్ల పదవులను వెంటనే భర్తీ చేయాలని వైస్‌ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అయన మాట్లాడుతూ మండలంలోని కంపసాగర్, దుగ్గేపల్లి, పెద్దదేవులపల్లి తదితర గ్రామాల్లోని ఖాళీగా రేషన్‌షాపులను ఇంచార్జ్ పాలనలో నిర్వహిస్తున్నారని, వాటితో అయా గ్రామాల్లోని వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సంబందించిన నాయబ్ తహశీల్ధార్ గాదె సైదులు ఖాళీల భర్తీపై ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు. అనంతరం బాబుసాయిపేట ఎంపిటిసి గట్టు యాదగిరి మాట్లాడుతూ రెవిన్యూ సేవల్లో స్పష్టత లేదని, కుటుంబ సభ్యుల ధృవీకరణపత్రం మాన్యువల్ లేకా అన్‌లైన్‌లో పద్ధతిలో అలస్యం లేకుండా అధికారులు త్వరితగతిన అందించాలన్నారు. మండల వ్యవసాయాధికారిణి సరిత మాట్లాడుతూ పిఎంకిసాన్‌కు ఈకెవైఎస్ వెంటనే చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి భారతి, ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, ఎఇలు రవీందర్‌రెడ్డి, మోహన్‌గాంధీ, శ్రీనివాస్, ప్రవీణ్, ఎపిఓ సూరానాయక్, ఎపిఎం అశోక్‌కుమార్, ఎంపిటిసిలు రమాదేవి, హైమావతి, అంబటి రాము, పశువైద్యాధికారిణి శశికళ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగమణి, కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఎల్ఆర్

**వేములపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



వేములపల్లి మండలం లక్ష్మిదేవిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సతీష్ మామ అయిన తిప్పర్తి మండలం ఎల్లమ్మగూడెం గ్రామానికి చెందిన మల్లేపల్లి లింగయ్య మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) బుధవారం ఎల్లమ్మగూడెంలోని లింగయ్య పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రావు ఎల్లారెడ్డి, రేగెట్టే రవీందర్‌రెడ్డిలతో పాటు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా దళితబంధు ఇవ్వాలి

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 12:**



దళితులకు ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండా దళితబంధు అందజేయాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమతి రాష్ట్ర కార్యదర్శి జన్నపాల రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం అనుముల మండల తహసీల్దార్‌కు ఎమ్‌అర్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గన్నెపాక లక్ష్మణ్ అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి వత్తిడులు, రికమెండేషన్‌లు లేకుండా నిజమైన లబ్ధిదారులకు దళితబంధు అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో బొజ్జ పుల్లయ్య, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

**: ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**
**తిరుమలగిరి సాగర్, అక్టోబరు 12, ప్రభాతవార్త:**





సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో అరుగురు బాధితులకు 2 లక్షల 33 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని పేద ప్రజలు ఏదైనా చికిత్స కోసం ప్రైవేటు అస్పత్రిలో వైద్యం చేయించుకుంటే సంబంధిత బిల్లులతో ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్‌కి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్‌నాయక్, జడ్పీటీసీ సూర్యభాష్యానాయక్, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీఫ్‌రెడ్డి, రంగుండ్ల ఎంపీటీసీ అమ్లి లచ్చిరాంనాయక్, సర్పంచ్ లీలావతి కోట్యానాయక్, కేతవత్ రామకృష్ణనాయక్, శంకర్‌నాయక్, మండల రైతుబంధు సమితి కో అర్డినేటర్ శాగం రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ బాబురావునాయక్, మాజీ వైస్ ఎంపీపీ బుర్రి రాంరెడ్డి, జిల్లా బీఆర్ఎస్ నాయకులు రమావత్ రవికుమార్‌నాయక్, రమేష్, నాయకులు తదితరులు ఉన్నారు.

## అర్హులైన నిరుపేద దళితులకు దళితబంధు అందజేయాలి

**మోటకొండూర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** తెలంగాణ దళితబందు పథకాన్ని అర్హులైన నిరుపేద దళితులకు దళితబంధును అందజేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుల కొల్లూరి వెంకట్ అన్నారు. మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వీరస్వామికి ఎంఆర్‌పిఎస్‌టిఎస్ ఆద్వర్యంలో బుధవారం మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితబంధు పతకం ప్రభుత్వ అధికారుల చేత లబ్దిదారులను ఎంపిక చేసేలా రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేయాలని దళితబంధు లబ్దిదారుల ఎంపిక కలెక్టర్ ద్వారా జరపాలన్నారు.

# రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**మునగాల, అక్టోబర్ 12 ప్రభాతవార్త**

ఈ నెల 16న విప్లవాల పురిటి గడ్డ మునగాలలో జరిగే తెలంగాణ రైతు సంఘం జిల్లా ది ్వతీయ మహాసహలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో బుర్రి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2014 ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేస్తామని, రైతులకు రెట్టింపు ఆదాయం వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించడంలో సవతి తల్లి ప్రేమ కనబరుస్తుందని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచిందని, విద్యుత్ ప్రైవేటీకరణకు పూనుకుందని, వ్యవసాయం నుండి రైతులను దూరం చేసి వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రుణమాఫీ ఏకకాలంలో అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతుల పక్షాన నిలబడి రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దండా వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, తదితరుల పాల్గొన్నారు.



## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**నడిగూడెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



భారీ వర్షాలకు వరి పైర్లు నీట మునిగి రైతులు నష్టపోయినందున నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16న మునగాలలో జరిగే తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వెబ్‌సైట్‌లో ఎన్నో లోపాలు ఉన్నాయన్నారు. ధరణిలో 22 అంశాలకు గాను 11 అంశాలను మాత్రమే చేర్చడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. 50 సంవత్సరాలు దాటిన రైతులకు ఫించన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. ఏనుగుల వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, ఎం. వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సైదా, స్టాలిన్‌రెడ్డి, కొరట్ల శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, బెల్లంకొండ హనుమయ్య, సయ్యద్ హుస్సేన్, రాములు, కిషోర్, రాంబాబు, జీడయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**నడిగూడెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన కె. నాగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ రామిని విజయ్‌వర్ధన్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు రూ. 2 వేలు ఆర్థిక సహాయ ం అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణగౌడ్, పరమయ్య, నరసింహారావు, మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

**నడిగూడెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో కుట్టు మిషన్ ట్రైనింగ్ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్ట అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారు బుధవారం అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా, జీవన జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాలపై అవగాహన కల్పించారు. లేబర్ కార్డు ఆధారంగా మూడు నెలలు టైలరింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తూ ఎంతో మందికి ఉపాధి కల్పించడంలో తోడ్పడుతున్న ఎన్ఎసి వారిని అభినందించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఎల్ కోఆర్డినేటర్ గోపి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, సంకోజు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కాలరాస్తున్న పాలకులు

**నడిగూడెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాస్తూ పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తున్నారని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నడిగూడెంలో భవన నిర్మాణ కార్మికుల సంఘ కార్యాలయంలో ఎఐటియుసి రాష్ట్ర మూడవ మహాసభ గోడపత్రికలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. నవంబర్ 6 నుండి 8 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో జరిగే ఎఐటియుసి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగంలో ఉన్న పలు శాఖలు, పలు పరిశ్రమలను ప్రైవేట్ పరం చేస్తున్నారన్నారు. పారిశ్రామికవేత్తలకు పన్నులలో రాయితీలు ప్రకటిస్తూ పరిశ్రమలను ఆహ్వానిస్తూ ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలను ఉచితాల పేరుతో రద్దు చేసే కుట్రలు పాలకులు చేస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువులపై చేనేత, బీడి పరిశ్రమలపై జీఎస్టీ విధించి ప్రజలపై భారం మోపారన్నారు. కార్మిక చట్టాల అమలుకై ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి షేక్ లతీఫ్, నాయకులు మహ్మద్ అఫ్జల్, మల్లికార్జున్, పల్లపు శ్రీనివాస్, వీరన్న, ధనయ్య, రామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జానిమియా, నాగరాజు, వెంకన్న, నాగేశ్వరరావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన బాలుడి మృతదేహం లభ్యం

**నిడమనూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ముప్పారం వద్ద సాగర్ ఎడమ కాలువలో ప్రమాదవశాత్తు పడిపోయి గల్లంతైన మేకల వెంకటేశ్వర్లు(10) మృతదేహం వారం రోజుల తరువాత కంపాసాగర్ ఎడమ కాలువ తూము వద్ద లభ్యమైనట్లు ఎస్ఐ శోభన్‌బాబు బుధవారం తెలిపారు. గత వారం రోజుల క్రితం తన అమ్మమ్మ మర్రి లక్ష్మమ్మ కాలువలో దుస్తులు ఉతికేందుకు వెళ్తుండగా ఆమె వెంట వెళ్లి కాలువ వద్ద ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కాలువలో జారిపడిపోయాడని, లక్ష్మమ్మ కేకలు వేయడంతో గ్రామస్తుడు కాలువలోకి దూకి గాలించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బిల్లు లు చెల్లించకుంటే..అత్మహత్యలే శరణ్యం..!

**-మండల సర ్పంచుల ఆవేదన**

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త**

ప్రభుత ్వం గ్రామాలాభివృద్ధికి ప్రతి నెల వివిధ పద్దు ల కింద నిధులు మంజూరు చేస్తున్నామని చెబుతున్న మాటలు ప్రకటనలే పరిమితమయ్యాయని, వాస్తవంగా అధికార్యరూపం దాల్చడం లేదని పలువురు సర ్పంచులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 46 గ్రామపంచాయతీలో ్ల వివిధ అభివృద్ది పనులతో పాటు పల్లె ప్రకృతి వనం పనులు, ట్రాక్టర్ నిర ్వహణ, సిబ ్బంది వేతనలు, విద్యుత్ బిల్లు లు తదితర పను లను సర ్పంచులు తమ సొంత డబ్బులు వెచ్చించి చేపట్టి బిల్లు లు సమరి ్పంచి నెలలు గడిచినప ్పటికీ ఇప్ప టి వరకు అవి మంజూరు కాకపోవడంతో దిక్కు తోచనిస్థితిలో ఉన్నటు ్ల సర ్పంచులు తకె ్కళ్లపల్లి శ్రీనివాస్, నూకపంగ విక్టోరియాశ్రీనివాస్, బొడ్డు మల్లయ్యయాదవ్, పాతకోటి మంగమ్మసైదులు, వలసాని పద్మఅర్జున్‌యాదవ్‌లు అవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ పంచాయతీల నిర ్వహణ పలు భారంగా మారిందని, ప్రభుత ్వం ప్రతి మూడు నెలలకొకసారి నిధుల విడుదలపై నియంత్రణ పెట్టడంతో ఉపకోశాధికారి కార్యాలయంలో బిల్లు లు మంజూరుకు నోచుకోవడం లేదని వారు అవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల ట్రాక్టర్లకు చెల్లించాల్సిన ఇఎంఐలతో పాటు డిజిల్ పోయడం కూడా తమకు భారంగా మారిందన్నారు.

## వైద్య ఖర్చులు భరిస్తా: ఎమ్మెల్యే నోముల

**త్రిపురారం, అక్టోబర్ 12 ప్రభాతవార్త**

మండలకేంద్రానికి చెందిన ఎడ్ల సైదులు-పద్మ దంపతుల కుమారె ్తె జ్యోష్న అనారోగ్యంతో బాధతపడుతుండడంతో అమె వైద్య ఖర్చులను భరిస్తానని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం బాధిత కుటుంబాన్ని స్థానిక సర ్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరామర్శించిన అనంతరం అయన మాట్లాడుతూ బాలిక తలకు అపరేషన్‌కు అవసరమైన అర్థిక సహాయాన్ని అందజేస్తానన్నారు. అయన వెంట టిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి ఫామోజు వెంకటాచారి, సర ్పంచ్ కలగాని శ్రావణ్, జంగిలి శ్రీనివాస్‌లున్నారు.

## 43వ రోజుకు చేరిన భూనిర్వాసితుల ధర్నా

**మర్రిగూడ, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



చర్లగూడ ప్రాజెక్టు భూనిర్వాసితుల దీక్ష 43వ రోజుకు చేరింది. తమ సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న దీక్షకు మద్దతుగా వైఎస్ఆర్‌టిపి మండల అధ్యక్షుడు మహ్మద్ వహీద్ బుధవారం మద్దతు తెలిపారు. ఈ స ందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి జావీద్, రైతులు కారింగు నర్సింహ, పగిళ్ల నీలయ్య, ఐతగోని జంగయ్య. పున్నా వెంకటేష్, పగిళ్ల వెంకులు, నక్కా యల్లయ్య, లఫంగి మల్లయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయిలో ఏకలవ్య ఆశ్రమాన్ని ఏర్పాటు చేయాలి

**మర్రిగూడ, అక్టోబర్ 12 ప్రభాతవార్త** మునుగోడు నియోజకవర్గ స్థాయిలో ఏకలవ్య ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి ఎరుకల సంఘం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి రాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నియోజకవర్గ కన్వీనర్ కోన్‌రెడ్డి గిరి అధ్యక్షతన సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుకల కుల ఆత్మగౌరవ భవనానికి ఒక ఎకరం స్థలాన్ని హైద్రాబాద్‌లో కేటాయించి రూ. 3.50 కోట్ల నిధులు టిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇందుకు గాను మునగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం తమ సంఘం పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లోకిని రాజు, కూతాడి రవికుమార్, రుద్రాక్ష నర్సింహ, శంకర్, యాదయ్య, రమేష్, ఎల్లేష్, నర్సింహ, ముత్యం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఓటర్ల ప్రాధాన్యతపై నాయకుల వివక్షత

**మర్రిగూడ, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



ముస్లిం ఓటర్లను మునుగోడు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో మైనార్టీలపై పార్టీ నాయకులు కొంత వివక్ష చూపిస్తున్నారని మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ రజాక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేనే రాజు నేనే మంత్రి నేనే బంటును అంటూ ఒక మండల ప్రజాప్రతినిధి సీనియర్ నాయకులను, ముస్లిం సోదరులను ప్రచారంలోకి ఆహ్వానించకుండా మండలంలో వ్యవహరిస్తున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం తాము ఆయా గ్రామాలలో వార్డు సభ్యులుగా ఉన్నప్పటికీ కనీసం ప్రచారానికి పిలవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థికపరంగా ఎదిగేందుకు మైనార్టీ బంధును ప్రకటించి ముస్లింల అభ్యున్నతి కోసం రాజకీయంగా ఎదుగుదలకు నాయకులు వివక్ష చూపించకుండా చూడాలని కోరారు. గ్రామాలలో ఖబరస్తాన్ నిర్మాణం కోసం ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎస్‌డి చాంద్‌పాషా, వహీద్, కోఆప్షన్ సభ్యులు యాకూబ్, ఎస్‌కె చాంద్‌పాషా, మహ్మద్ అమీన్, ఖరీబ్, సొరెల్, అబ్బాస్, సమీర్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మర్ల కు మాతృవియోగం

**త్రిపురారం, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



టిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ డిసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మాతృమూర్తి మర్ల రుక్మమ్మ(92) అకాలంగా బుధవారం మృతి చెందారు. అమె మృతదేహాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఎంఎల్‌సి ఎంసి కోటిరెడ్డిలతో పాటు పలువురు నాయకులు సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమె కుమారైలైన మర్ల చంద్రారెడ్డి, మర్ల వెంకట్‌రడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసిలు ధనావత్ భారతి, అబి ్బడి కృష్ణారెడ్డి , ఎంపిపిలు పాండమ్మ భగాన్‌నాయక్, అమండల పార్టీ అధ్యక్షులు నరేందర్, రవినాయక్, అర్‌ఎస్‌ఎస్ మండల సమన్వయ కర్తలు అనుముల అనంతరెడ్డి , వెంకరమణ, టిఅర్ఎస్ జిల్లా నాయకులు మార్తి భరత్‌రెడ్డి , సర ్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి , గుండ్లపల్లి సునితవెంకట్‌రెడ్డి, కలగాని శ్రావణ్, డిసిసిబి డైరెక్టర్లు ఇరిగినేని అంజయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి, కామెర్ల జానయ్య, జంగిలి శ్రీనివాస్, టిఅర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి ఫామోజు వెంకటాచారి, రాయినబోయిన వెంకన్నయాదవ్, తిక ్కబోయిన నాగరాజుయాదవ్‌తో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధం పథకాన్ని నేరుగా అందజేయాలి

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల ్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధం పథకాన్ని ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా నేరుగా అందించాలని ఎంఅర్‌పిఎస్‌టిఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు అర్.సైదులు అన్నారు. బుధవారం ఎంఅర్‌పిఎస్‌టిఎస్ జాతీయ అధ్యక్షులు మెడి పాపయ్య, వంగపల్లి శ్రీనివాస్‌ల అదేశానుసారం స్థానిక అర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అయన వెంట నూకపంగ కాశయ్య, కందుల సైదులుమాదిగ, మీసాల సైదులు, ఇంద్రపల్లి శ్రీనివాస్‌లున్నారు.

## విద్యార్థులకు గురుకుల మెటీరియల్ అందజేత

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 12ః**



పల్‌రెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో అనుముల ప్రాథమిక పాఠశాలలోని నాల్గవ తరగతి విద్యార్థులకు ఉచితంగా గురుకుల మెటీరియల్స్‌ను, గురుకుల శిక్షణ తరగతులకు ఒక విద్యా వాలంటీర్‌ను బుధవారం నియమించారు. ఈసందర్భంగా పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు గురుకుల శిక్షణ ద్వారా 2021-22 సంవత్సరంలో 18 సీట్లు సాధించినందుకు ప్రధానోపాధ్యాయులను అభినందించారు. అదే విధంగా ఈవిద్యా సంవత్సరంలో కూడా ఎక్కువ సీట్లు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు జటావత్ చంద్రుడునాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సేవకులకు న్యాయం చేయాలి

**మేళ్ళచెరువు అక్టోబర్ 12 ప్రభాతవార్త**

స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం మండల రెవిన్యూ గ్రామసేవకుల 80వ రోజు నిరవధిక సమ్మె నిరసనల సభలో మండల సిపిఎం కార్యదర్శి, సిఐటియు జిల్లా సభ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ వీ ఆర్ఏ గ్రామ సేవకుల కుటుంబాలకు న్యాయం చేయాలని, పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, న్యాయమైన కోర్కెలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ రెవిన్యూ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సమ్మె, నిరసనల సభలో అన్ని గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## సీటు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని

**తిరుమలగిరి అక్టోబర్ 12 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని అనంతారం మోడల్‌స్కూల్‌లో చదివిన విద్యార్థిని గుగులోతు హర్షిణి బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిందని ప్రిన్సిపాల్ వేముల బాలరాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి, బాసరలో 6 గురు విద్యార్థులు కాటమళ్ల జెస్సీ, తునికిపాటి హరీష్, తడకమళ్ల విజయరామరాజు, బాణోతు అనూష, బాణోతు అర్జున్‌తోపాటు ఇప్పుడు హర్షిణి ఈ విద్యా సంవత్సరంలో సీటు సాధించిందని తెలిపారు. ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన హర్షిణిని ఉపాధ్యాయులు అభినందించారు.

## రాఘవాపురంలో ఉచిత వైద్యశిబిరం

**తిరుమలగిరి అక్టోబర్ 12 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని రాఘవాపురంలో కామినేని హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు బుధవారం నిర్వహించారు. రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్ చేయవలసిన వారికి ఆస్పత్రికి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర ్పంచ్ మహేష్, డా.వంశీ, నరేష్, వెంకటసాయి, పీఆర్‌వోలు కళ్యాణ్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఫిజియో ధెరపీ

**తిరుమలగిరి అక్టోబర్ 12 ప్రభాతవార్త**

ప్రపంచ కీళ్ల వాత దినోత్సవం సందర్భంగా మండలకేం ద్రంలోని లిఖిత ఫిజియో థెరపీలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఫిజియో థెరపీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్ ్స క్లబ్ అధ్యక్షుడు డా.జలగం రామచం ద్రంగౌడ్, ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్ ఉద్యోగులకు బకాయి డిఏ విడుదల చేయాలి

**తిరుమలగిరి అక్టోబర్ 12 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత ్వం రిటైర్డ్ ఉద్యోగులకు మూడు బకాయి డిఏ వెంటనే విడుదల చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు గొట్టిపర్తి సుదర్శన్‌రావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న సూర్యాపేటలో జరిగే జిల్లా కౌన్సిల్‌సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. పెన్షనర్లు నెల మొదటి తేదీనే పెన్షన్ విడుదల చేయాలని వారు డి మాండ్ చేశారు. పీఆర్‌సి నివేదిక ప్రకారం మూల వేతనములతో ఒక శాతం మినహాయించి హెల్త్‌కార్డులు అన్ని కా ర్పొరేట్ ఆస్ప త్రుల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్యదర్శి బి.నర్సయ్య, కోశాధికారిపి.సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు మూల యాదవరెడ్డి, ఉపాధ్యక్షులు వంగాల నర్సయ్య, వి.అనసూయమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్నె వెంకటయ్య, ప్రచార కార్యదర్శి ఎస్.జైపాల్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు మందడి పద్మా రెడ్డి, కాకి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో పిచ్చి కుక్కల స్వైర విహారం

**- నలుగురిని గాయపరిచి దూడను పీక్కుతిన్న కుక్కలు**

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 12 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో పిచ్చి కుక్కల స్వైర విహారం, కోతుల బెడదతో పట్టణ ప్రజలు తీవ్ర అసౌకర్యానికిగురవుతున్నారు. బుధవారం మున్సిపాల్టీ పరిధిలోని పాత నేరేడుచర్లలోని నలుగురు వ్యక్తులపై పిచ్చి కుక్కలు దా డి చేయడంతోపాటు కె.వెంకటరెడ్డికి చెందిన లేగదూడను చంపి పీకు క్కతిన్నాయి. పిచ్చికుక్కల స్వైర విహారంతో ప్ర జలు గృహాల నుండి వీధికి రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. పాదాచారులు, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు హడలి పోతున్నారు. సామూహికంగా సంచరిస్తున్న కోతుల బెడదతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. విచ్చలవిడిగా తిరుగుతున్న పందులతో అనారోగ్యానికి గురవుతామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటి వి షయంపై పలుమార్లు మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యమని పలు వురు ఆరోపిస్తున్నారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ ఉత్తమ మున్సిపాల్టీగా ఎన్నికైనప్పటికీ కుక్కల స్వైరవిహారం, పంద ులు విచ్చలవిడిగా తిరగడం, కోతుల బెడద ఉండటం శోచనీయమని ఇప్పటికైనా పాలకవర్గం స్పందించి వీటిని ని వారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## చీడపీడల నివారణకు సూచనలు

**కోదాడ రూరల్,అక్టోబర్ 12 ప్రభాతవార్త**



ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో చీడ పీడల ఉధృతిగా ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారిణి పాలెం రజిని తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని వరి పొలాలను ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులంతా వరి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు. ముఖ్యంగా బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు, అగ్గి తెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. చిరు పొట్ట దశలో వరి పొలాలకు చివరి దఫా ఎరువులను 30-35 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ ఎరువును బురద పదునులో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి వార్డు సభల నిర్వహణ

**కోదాడ టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ధరఖాస్తులు చేసుకున్న అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు మూడు రోజుల పాటు అన్ని వార్డులలో వార్డు సభలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయనున్నట్లు, అర్హులు, అనర్హుల జాబితాలపై అభ్యంతరాలపై ఫిర్యాదులను వార్డు సభల్లో స్వీకరరించనున్నట్లు ఆర్డీవో కిషోర్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## 80వ రోజుకు చేరిన విఆర్ఎల నిరవధిక సమ్మె

**మునగాల, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



సమస్యలు పరిష్కరించాలని విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 80వ రోజుకు చేరింది. విఆర్ఎలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హత గల విఆర్ఎలకు పదోన్నతులు కల్పించాలని, విఆర్ఎల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విఆర్ఎల జెఎసి సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు పాల్గొన్నారు.

# అత్యాచారం చేసిన సర్పంచ్‌ను శిక్షించాలి

**భువనగిరి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**
మానసిక వికలాంగురాలిపై అత్యాచారం చేసిన సర్పంచ్‌ను వెంటనే శిక్షించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం కాశీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు కొడిదెల నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నంద్యానాయక్ తండాకు చెందిన మతిస్థిమితంలేని ఓ బాలికపై స్థానిక సర్పంచ్ శంకర్ నాయక్ అత్యాచారానికి పాల్పడ్డాడని దివ్యాంగుల చట్టం 2016 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని సర్పంచ్ పదవి నుండి శాశ్వతంగా తొలగించాలన్నారు. వారం రోజుల క్రితం మహబూబ్‌నగర్ జిల్లా అన్వాడ మండలం కుల్పోనిపల్లి గ్రామానికి వికలాంగుడు కిష్టయ్య ఉపాధిహామి పథకం కింద పనిచేసిన కూలీ డబ్బులు ఇప్పించాలని అడిగితే బండబూతులు తిడుతూ చెయ్యిచేసుకుని కాలుతో తన్నడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు వికలాంగులపై పునావృత్తం కాకుండా పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మీసాల సుదాకర్, నాయకులు ఐలయ్య, దరణికోట నర్సింహ, కార్యాల యాదగిరి, బానోతు హరి, తదితరులు పాల్గొన్నారు.

# జయమ్మ మృతి పార్టీకి తీరని లోటు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త**
కమ్యూనిస్టు సిద్ధాంతాలతో కడవరకు ఎర్రజెండా మోసిన జయమ్మ అకాల మరణం సిపిఎం పార్టీకి, మహిళా సంఘానికి తీవ్రమైన లోటు అని, ఆమె ఆశయసాధణకు కృషి చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, రా ష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసి పామనుగళ్ల అచ్చాలు గౌడ్ సతీమణి సిపిఎం మండల కార్యవర్గ సభ్యురాలు, మహిళా సంఘం(ఐద్వా) అధ్యక్షురాలు పామనుగుళ్ల జయమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం ఆ గ్రామంలోని మృతురాలి నివాసంలో జరిగిన దశ దినకర్మకు వారు హాజరై పార్టీ నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో వారు మాట్లాడుతూ నక్సలైట్ల బెదిరింపు, ఆర్థిక ఇబ్బందులు, ఎన్ని కష్టాలున్నా పార్టీని కమ్యూనిస్టు పార్టీ వదలని ధైర్యవంతురాలు అని అన్నారు. పట్టుదలతో పార్టీ పదవులలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. తన భర్త అచ్చాలు ఆమె ప్రోత్సాహంతోనే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసి సభ్యులుగా పనిచేసి మంచి పేరు పొందారని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, బొజ్జ చిన్నవెంకకులు, మల్లం మహేష్, జిట్ట సరోజ, ఆరూరి శ్రీను, నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, కత్తుల లింగస్వామి, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జయమ్మ మృతికి పలువురు నాయకుల నివాళి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త**
మండల పరిధిలోని తాళ్ళవెల్లంల గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసి సభ్యులు పామనుగళ్ల అచ్చాలు గౌడ్ సతీమణి, సిపిఎం మండల కార్యవర్గ సభ్యురాలు, మహిళా సంఘం(ఐద్వా) అధ్యక్షురాలు పామనుగుళ్ల జయమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం గ్రామంలోని మృతురాలి నివాసంలో జరగిన దశ దినకర్మకు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమణ, మట్కూరి బాలరాజు, రాచకొండ వెంకన్న, వెంబావి సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుమ్మరి శంకర్, చంద్రమౌళి, శీలా రాజయ్య, నాయకులు లింగారెడ్డి, తోకల నరేందర్‌రెడ్డి, జనగాం అంజయ్య, శేఖర్, గంజి దామోదర్, కట్ట వెంకటేశం, నకిరేకంటి రాములు హాజరై జయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతురాలి భర్త అచ్చాలును పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. జయమ్మతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## జగన్ కుటుంబానికి అండదండగా ఉంటాం

**ఒట్టే జానయ్య యాదవ్**
**పెన్ పహాడ్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన జడ జగన్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి, కుటుంబ సభ్యులను ఓదార్చి నివాళులార్పించిన ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జగన్ టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలలో చాలా చురుకుగా పాల్గొనే వాడని అతని మరణం పార్టీకి తీరని లోటని , అతని కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండదండలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య , మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దింగరి యుగేందర్, జిల్లా టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు గార్లపాటి స్వర్ణ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులు తురక భద్రయ్య, గుగ్గిళ్ళ సోమయ్య, గుట్ట డైరెక్టర్ ఆవుల అంజయ్య, చెన్ను సుదర్శన్ రెడ్డి, రమేష్, సూర్యాపేట మండల తెరాస పార్టీ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి , సూర్యాపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు కుంభం వెంకన్న యాదవ్ , మాసారం సర్పంచ్ బొబ్బయ్య ,పోలెబోయిన నర్సయ్య యాదవ్ ,జిల్లా నాయకులు శ్యామల శ్రీనివాస్ రెడ్డి ,మామిడి ఉదయ్, జడ వీరయ్య, కోటయ్య, శ్రీను, సైదులు, నాగేందర్ నాగార్జున పాల్గొన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మల్లెపల్లి కర్ణాకర్, ఆర్తి కేశవులు, దింగరి సైదులు, వెంకన్న, మండల సిపిఎం పార్టీ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు జడ జగన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నిత్యానంద రెడ్డికి సన్మానం

**ఆలేరు టౌన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**



ఆలేరు నగర పురపాలక మొదటి వార్డు కు చెందిన కౌన్సిలర్ చింతలపాణి సునీత శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లా కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం ఘనం గా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో , సముద్రాల శ్రీనివాస్, కామోదుల శ్రీనివాసు, నాగిళ్ల కర్ణాకర్ రెడ్డి, నారగోని శ్రీనివాస్ గౌడ్, ఆలేరు మోటార్ వెహికల్స్ సంఘం అధ్యక్షుడు గోరంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు యూనియన్ జాతీయ కమిటి సభ్యులుగా మల్లేశం



**భువనగిరి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**
ఇండియన్ జర్నలిస్టు యూనియన్ ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా పట్టణానికి చెందిన ఐ న్యూస్ రిపోర్టర్ భువనగిరి మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టియుడబ్లూ ్యజె జిల్లా కార్యవర్గం అలాగే పట్టణ కార్యవర్గం శుబాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ తెరాసలోకి భారీగా చేరికలు

**ఆలేరు టౌన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**





తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఆలేరు మండల కేంద్రం లో కొల్లూరు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు గాజుల లావణ్య వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు రేగళ్ల లింగం, గ్యాదపాక దీప అధ్వర్యంలో మండల అధ్యక్షుల గంగుల శ్రీనివాస్ యాదవ్ ,పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి వైఎస్ఎన్ గార్డెన్ వరకు భారీగా బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం చేరికల కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ, పుట్టుకనుండి చావు వరకు ప్రజలపై పన్ను విధిస్తూ బిజెపి ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుందని రాజకీయ లబ్ధి ఆరాటం కోసంపాకులాడుతుందని, రాష్ట్ర అభివృద్ధి సహా ప్రజా సంక్షేమ పాలనకు సమర్థుడైన సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఆలేరు నుండి వయా గుండాల మోత్కూర్ కు 45 కోట్ల తో డబుల్ రోడ్డు డబుల్ రోడ్డుకు నిర్మాణం చేశామని తెలిపారు. ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి ఎమ్మెల్యే సునీత హాయంలో సుందర పట్టణంగా తీర్చిదిద్దిన ఘనత సునీతకే దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం కొల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి తెరాస లో వైస్ ఎంపీపీ అధ్యర్యంలో 600 మంది తెరాస (బి ఆర్ ఎస్ ) పార్టీ తీర్థం పుచ్చుకున్నారు, ఆలేరు మున్సిపాలిటీ 12 వార్డు పత్తి వెంకటేష్ అధ్యర్యంలో 50 మంది యువకులు తెరాస చేరారు. యాదగిరిగుట్ట మండలం కమ్మటం గూడెం, సదువల్లి, గౌరవపల్లి దొంకన నగేష్ ఆధ్వర్యంలో 200 మంది తో తెరాస పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురి నాయకులు మాట్లాడుతూ.వివిధ సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో కి చేరామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట పాపిరెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పి ఏ సి ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమిది రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, యూత్ అధ్యక్షులు ఐలి కృష్ణ, పూల శ్రవణ్, కోటగిరి ఆంజనేయులు, ఎండీ మహమూద్, పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి భారీ విరాళం

**పెన్ పహాడ్ అక్టోబర్ 12 ప్రభాత వార్త:**



మండల పరిధిలోని మాచారం గ్రామంలో నూతనముగా నిర్మాణం జరుగుతున్న రామాలయ నిర్మాణం కోసం ప్రముఖ న్యాయవాది ,అదనపు పీపీ గ్రంధి వెంకటేశ్వర్లు-పుష్పావతి దంపతులు 300,000/- మూడు లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భమున ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్ర దేవాలయ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దాతల సహకారంతో గ్రామములో నూతన దేవాలయ నిర్మాణం జరగటం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోల్లక బొబ్బయ్య, దేశగాని జానయ్య, భూక్యా చిత్రంజన్, ఉపసర్పంచ్ భూక్యా నాగయ్య , వార్డు సభ్యులు పేరం మధు, అర్పెనబోయిన నగేష్, బోలక సోమయ్య, బోల్లక సౌడయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకుని వ్యక్తి మృతి

**పెన్ పహాడ్ అక్టోబర్ 12 ప్రభాతవార్త:**
మృతునికి ఇద్దరు కుమారులు సంతానము గత 20 సం।।ల క్రితం మృతుడు తన భార్యతో తన స్వంత గ్రామం అయిన మాసాయిపేట, ఉదయగిరి మండలం, నెల్లూరు జిల్లా నుండి బ్రతుకు దెరువు నిమిత్తం దుల్పగూడు వచ్చినారు. మృతుడు సుతారి పని చేస్తాడు. ఇతనికి చాల సంవత్సరముల నుండి మద్యం అలవాటు వున్నది. మరియు మూర్చ వ్యాధి వున్నది. అధిక తాగుడు వలన ఆరోగ్యం పూర్తిగా చెడిపోయినది. మృతునికి మూర్చ వ్యాధి మరియు త్రాగుడు వలన ఆరోగ్యం పూర్తిగా చెడిపోయినందున తీవ్ర మనస్థాపం చెంది రాత్రి సమయమున తాడుతో తనకు తానుగా ఇంటి వసారా రేకుల కప్పు ఇనుప రాడ్‌కు ఇది పట్టుకొని చనిపోయినాడు. అని మృతుని భార్య ఐదటి అంజమ్మ ఈరోజు ఉదయం ఫిర్యాదు చేసినది. ఎఃఐ డి. వెంకటరత్నం కేసు నమోదు చేసి పంచనామా అనంతరం మృత దేహాన్ని ఫిరాదారాలుకు అంత్యక్రియల నిమిత్తం అప్పగించినారు.

## ఛలో యాదగిరిగుట్టను జయప్రదం చేయాలి

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 12ః**



ఈనెల 19వ తేదీన యాదగిరిగుట్టలో నిర్వహించే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు కాట్నం యాదగిరిగౌడ్, జిల్లా ఉపాధ్యాక్షులు వేములకొండ పుల్లయ్యలు పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలో మహాసభల పోస్టర్‌లను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గీత కార్మికులకు సంబంధించి రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్‌కు ప్రభుత్వం 5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, గీతన్న బంధు ప్రకటించి ప్రతి కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలన్నారు. గౌడ యువతి, యువకులకు ఉపాధి కల్పించి, తాటి ఈత, ఖర్జూర మొక్కలను ఉచితంగా ఇచ్చి నీటి సౌకర్యం కల్పించాలన్నారు. మహాసభకు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని కల్లుగీత కార్మిక సోదరులు, గౌడ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సైదులుగౌడ్, బొడ్డు లక్ష్మి, కాసాని సత్తయ్య, వడ్డగోని వెంకన్న, కాట్నం పరమేష్, పల్లా సాయికుమార్, రామలింగం, నాగయ్య, నర్సింగ్ సిద్ధు, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్ద చర్మవ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

**-మండల పశువైద్యాధికారిణి డాక్టర్ దుర్గా రమాదేవి**
**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



రైతులు తమ పశుసంపదను కాపాడుకునేందుకు వాటికి ముందసు ్తగా టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గా రమాదేవి అన్నారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా, సంతోషిమాత దేవాలయాలో ్ల గోషాలో ్లని అవులతో పాటు మండలంలోని అవంతీపురం, బాధలాపురం తదితర గ్రామాలో ్ల 89 అవులకు ముద్ద చర్మవ్యాధి టీకాలు వేసినటు ్ల అమె తెలిపారు. రైతులు వ్యాధి లక్షణాలు పశువుల్లో గుర్తిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్థశాఖ సహాయ సంచాలకులు జె.వెంకటేరెడ్డి , డాక్టర్ అనుదీప్, సిబ్బంది శ్రీనివాసులు, చాంద్‌పాషా, శ్రీకాంత్, నాగరాజు, సుబానా, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

**కట్టంగూర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన నిమ్మనగోటి కుమార్, ఇంద్రకంటి యాదయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో బుధవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయా కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా వీరేశం వెంట మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, కురుమర్తి మాజీ సర్పంచి బూరుగు శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్తిసాగుపై రైతులకు అవగాహన

**కట్టంగూర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రైతులు పత్తి పంటలో ప్రస్తుత తరుణంలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాస్ రైతులకు వివరించారు. ఈమేరకు ఆయన మండలంలోని పిట్టంపల్లి, ఇస్మాయిల్‌పల్లి తదితర ప్రాంతాల్లోని రైతుల పత్తిపంటలను పరిశీలించి తగు సలహాలను, సూచనలను అందజేశారు. ప్రస్తుతం పత్తి పంట కాయలు ఏర్పడే దశ నుండి కాయలు పగిలే దశలో ఉందని, ముందుగా పొలంలో నిలువ ఉన్న నీటిని బోదెలు తీసి బయటకు పారదోలాలని, ఈ అకాల వర్షాల వలన పత్తిలో వడలు తెగులు ( పారా విల్ట్ ) సోకే అవకాశం ఉందన్నారు. కావున వర్షాలు నిలిచిన వెంటనే పూర్తిగా విచ్చుకున్న కాయల నుంచి పత్తిని తీయాలని, వీలైతే ఒకసారి ప్రొపికోనజోల్ అనే మందును 1 మి.లీ/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని ఎఓ సూచించారు.

## ఘనంగా ఎంపిపి జన్మదిన వేడుకలు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని నల్లగొండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాణాసంచా కాలుస్తూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరిన్ని పదవులు చేపట్టి ప్రజా సేవలో ముందడుగు వేస్తూ మండల అభివృద్ధికి పాటుపడాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల నాయకులు మరియు అభిమానులు, యువజన సంఘాల నాయకులు, ముఖ్యనేతలు వాజిద్ అలీ, రాంరెడ్డి, కరుణాకర్ రెడ్డి, దుబ్బాక శ్రీధర్, దోసపాటి విష్ణుమూర్తి, సల్లా సతీష్, ఎస్.కె.జాని, వడ్డేపల్లి నాగరాజు, కన్నెబోయిన సైదులు, చింత శరత్, మహేశ్, బోయపల్లి శ్రీనివాసులు, మహేందర్ రెడ్డి, ఐతరాజు రమేశ్, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్, రమేశ్, శాంతి రెడ్డి, మల్లేష్ బొబ్బలి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా రక్తదానం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షునిగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ మండల అభివృద్ధికి కృషి చేస్తున్న తమ అభిమాన నాయకుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని మాంద్ర గ్రామ సర్పంచ్ దొండ సామ్య రమేశ్ మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లాస్ మహేశ్ గౌడ్‌ల ఆధ్వర్యంలో నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సేమారు 40 మంది యువకులు రక్తదానం చేసి ఆయనపట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల అభివృద్ధి కొరకు నిత్యం శ్రమించే నాయకులు ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ముమ్మందు భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో తెరాసవి నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ కొమ్మనబోయిన సైదులు , నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడు జిల్లా వృద్ధి, నల్లగొండ నియోజకవర్గ కార్యదర్శి పోతెపాక నవీన్, మండల నాయకులు శ్రీకాంత్, మొట్టు రమేశ్, శంకర్, వెంకన్న, శివ, లింగస్వామి, రాజు, లక్ష్మణ్, మల్లేష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం జెండా పండుగ

**చిట్యాల, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



స్థానిక బస్టాండ్ ఆవరణలో సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి జెండా దిమ్మెపై బుధవారం సహ చట్టం జెండాను ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు బాబూరావు కమిటీ సభ్యులతో కలిసి ఎగురవేశారు. అనంతరం సహ చట్టం పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సమాచార అధికారులు పారదర్శకతను మరిచిపోయే విధంగా ప్రవర్తిస్తున్నారని, సమాచారం ప్రతి ఒక్క పౌరుడు తెలుసుకుని అడిగే హక్కు కేవలం సమాచార హక్కు చట్టానికి ఉందన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర కమీషనరేట్‌లో ఉన్న పెండింగ్ ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలియజేస్తూ పట్టణ ప్రాంత ప్రజలందరికీ సమాచార హక్కు చట్టం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్నమల్ల భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి లతీఫ్‌ఖాన్, సహాయ కార్యదర్శి జిట్ట నర్సింహరాజు, జిల్లా కన్వీనర్ పందుల పాండరీ, జిల్లా కోకన్వీనర్ అనంతుల రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.